టీఎస్‌యూటీఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలి

మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు గోపాల్‌నాయక్, సభ్యులు

కడ్తాల్, డిసెంబర్ 12 : షాద్‌నగర్ పట్టణంలో ఈ నెల 14, 15వ తేదీల్లో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభలను నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు గోపాల్‌నాయక్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను స్థానిక ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపాల్‌నాయక్ మాట్లాడుతూ.. మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్, ఎక్వాయిపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాసులు, టీఎస్‌యూటీఎఫ్ మండలాధ్యక్షుడు జంగయ్య, ఉపాధ్యక్షులు మల్లయ్య, కౌసల్య, కోశాధికారి సత్యనారాయణ, మండల కాంప్లెక్స్ అధ్యక్షుడు నరసింహమూర్తి, ఎక్వాయిపల్లి కాంప్లెక్స్ అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వేశారు.. నీళ్లు మరిచారు

పెద్దఅంబర్‌పేలోని 5వ వార్డులో నీళ్లుపోయని సీసీ రోడ్డు

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 12 : రూ.లక్షల నిధులతో వేస్తున్న రోడ్ల నిర్మాణాలపై మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. రోడ్లు నాణ్యతగా ఉండాలంటే వాటిపై పర్యవేక్షణ అవసరం. రోడ్లు వేసినప్పటి నుంచి నీళ్లు పోయాల్సిన కాంట్రాక్టర్లు వాటిని పట్టించుకోవడం లేదు. ఈ కారణంగా రోడ్లు త్వరగా పాడయ్యే అవకాశాలు ఉన్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు పెద్ద అంబర్‌పేటలో రూ.6లక్షల నిధులతో వేసిన సీసీ రోడ్డుకు నీళ్లు పోసి క్యూరింగ్ చేసేవారే కరవయ్యారు.

ర్యాగింగ్‌కు పాల్పడకుండా సోదర భావంతో మెలగాలి

మాట్లాడుతున్న అబ్దుల్లాపూర్‌మెట్ సీఐ అంజిరెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 12 : విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడకుండా సోదర భావంతో చదువుకోవాలని అబ్దుల్లాపూర్‌మెట్ సీఐ అంజిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుంతపల్లిలో ఉన్న అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం యాంటీ ర్యాగింగ్‌పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో తోటి స్నేహితులను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎవరైనా సీనియర్లు, జూనియర్లు ర్యాగింగ్‌కు పాల్పడుతున్నట్టు తెలిస్తే వెంటనే కళాశాల యాజమాన్యం, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం డ్రగ్స్ వినియోగంపై కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్లు కరుణాకర్‌రెడ్డి, భద్యానాయక్, కళాశాల హెచ్ఆర్ డైరక్టర్ జయప్రద, ప్రిన్సిపాళ్లు రామచంద్రారెడ్డి, ఉమామహేశ్వరరావు, అజ్మిల్‌హుస్సేన్, బాలాజీ, క్యాంపస్ ఇన్‌చార్జి బోసుబాబు, పౌరసంబంధాల అధికారి శ్రీనివాస్‌నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ ముసాయిదాపై అఖిలపక్ష సమావేశం



ఇబ్రహీంపట్నంరూరల్ : అఖిలపక్ష నాయకులతో చర్చిస్తున్న ఎంపీడీవో వెంకటమ్మ

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 12 : మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ముసాయిదాపై గురువారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటమ్మ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా పోలింగ్ కేంద్రాల సవరణపై ఆమె అఖిలపక్ష నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

మండలాన్ని సాధించే వరకు పోరాడుతాం

రిలే దీక్ష చేస్తున్న నాయకులు, గ్రామస్తులు

కడ్తాల్, డిసెంబర్ 12 : గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసే వరకు పోరాడుతామని మండల సాధన సమితి నాయకులు అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 42వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మండలం ఏర్పాటుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ శరత్‌చంద్ర, కృష్ణయ్య, శివయ్య, ఆంజనేయులు, రవి, ఖాజా, రాజు, నిరంజన్, మహేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



ఆలయంలో నిర్వహించిన పూజలో పాల్గొన్న నాయకులు, అధికారులు, భక్తులు

కడ్తాల్, డిసెంబర్ 12 : తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్‌లో కొలువుదీరిన శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆలయంలో ప్రధాన అర్చకుడు నర్సింహాచారి ఆధ్వర్యంలో... అంకురారోహణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలిరోజు మాజీ సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పవన్‌కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ అమృత, ఆలయ ఈవో స్నేహలత, ట్రైనీ ఎస్సై శ్రీకాంత్, డైరెక్టర్లు స్వామిగౌడ్, వెంకటయ్య, యాదయ్య, జంగయ్య, నాయకులు హరి మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

మొయినాబాద్: విజేతలకు బహుమతులు, షీల్డ్ ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి

షాబాద్ : మాడల్ స్కూల్‌లో విజేతలకు బహుమతులను అందజేస్తున్న మండల ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో అపర్ణ, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి
- ముగిసిన సీఎం కప్ మండల స్థాయి పోటీలు
- విజేతలకు బహుమతులు అందజేత

మొయినాబాద్, డిసెంబర్ 12: క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మూడు రోజులుగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో గెలుసొందిన విద్యార్థులకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వారు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ప్రత్యేక స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దర్శన్, రాములు, శ్రీనివాస్‌యాదవ్, రాంరెడ్డి, మహేందర్, రాజూగౌడ్, చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, రియాజ్, వెంకట్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, రాజేశ్‌గౌడ్, వెంకటయ్య, విఘ్నేష్‌రెడ్డి, భాస్కర్, విజయరాజ్, రాములు, రాజు, బుజంగం, శేఖర్, ఇంద్రారెడ్డి, అనిల్, శ్రీశైలం, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

షాబాద్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని షాబాద్ మండల ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో అపర్ణ అన్నారు. సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు మూడు రోజులుగా షాబాద్‌లోని తెలంగాణ మాడల్ స్కూల్‌లో నిర్వహించారు. విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి బాలురు-అంతారం టీమ్, రెండో బహుమతి హోలీ స్పిరిట్ పాఠశాల టీమ్, మొదటి బహుమతి బాలికలు-గురుకుల పాఠశాల, అస్పల్లిగూడ టీమ్, రెండో బహుమతి తెలంగాణ మాడల్ స్కూల్, కబడ్డీ మొదటి బహుమతి బాలురు-కుర్వగూడ టీమ్, రెండో బహుమతి కక్కులూర్ టీమ్, మొదటి బహుమతి బాలికలు-గురుకుల పాఠశాల, అస్పల్లిగూడ, రెండో బహుమతి శ్రీ చైతన్య పాఠశాల, ఖోఖో మొదటి బహుమతి బాలురు-కుమ్మరిగూడ జట్టు, రెండో బహుమతి షాబాద్ జట్టు, మొదటి బహుమతి బాలికలు-గురుకుల పాఠశాల అస్పల్లిగూడ, రెండో బహుమతి కేజీబీవీ పాఠశాల షాబాద్ జట్లకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు శారీరక ధారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి

కడ్తాల్ : విద్యార్థులు క్రీడా పోటీల్లో జాతీయ స్థాయిలో రాణించాలని ఏఎం సీ చైర్‌పర్సన్ గీతానర్సింహ, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఉత్తమంగా రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలన్నారు. వాలీబాల్ బాలుర విభాగం పోటీల్లో కడ్తాల్, బాలికల విభాగంలో న్యామతాపూర్, కబడ్డీ బాలుర విభాగంలో గాన్గుమార్లతండా, బాలికల్లో రావిచేడ్, ఖోఖో పోటీల్లో మైసిగండి (బాలుర), రావిచేడ్ (బాలిక లు) జట్లు గెలుపొందినట్లు జోనల్ సెక్రటరీ భీముడునాయక్ వెల్లడించారు. పోటీల్లో మెరుగైన ప్రదర్శన కనబర్చిన 74 మందిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బీచ్యానాయక్, జహంగీర్‌అలీ, రాజేశ్, షాబుద్దీన్, పీఈటీలు వెంకటేశ్, సాబేర్, మల్లేశ్, రమేశ్, కేశవులు, మంజుల, క్రీడాకారులు పాల్గొన్నారు.

గెలుపోటములు సహజం

నందిగామ : యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీడీవో సుమతి అన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు గురువారంతో ముగియడంతో పోటీల్లో విజేతలకు ఆమె బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమన్నారు.

కడ్తాల్: విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న నాయకులు, అధికారులు

నందిగామ : విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఎంపీడీవో సుమతి

ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణించాలి

కడ్తాల్, డిసెంబర్ 12 : ముదిరాజ్‌లు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని ముదిరాజ్ సంఘం తలకొండపల్లి మండల అధ్యక్షుడు పల్లెమోని సుదర్శన్ అన్నారు. ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన యాట గీతానర్సింహ ముదిరాజ్‌ను గురువారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ముదిరాజ్ సోదరులు ఐక్యంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామాధ్యక్షుడు బాలయ్య, ప్రధాన కార్యదర్శి పాండు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అనిల్, కార్యదర్శి మహేశ్, యువజన విభాగం అధ్యక్షుడు నాగరాజు, మాజీ సర్పంచ్ కుమార్, వెల్జాల్ కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణయ్య, సొసైటీ అధ్యక్షుడు యాదయ్య, నాయకులు శేఖర్, పాండు, రాఘవేందర్, బాలకృష్ణ, శివ, చెన్నకిష్టయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం

శివకుమార్

మొయినాబాద్, డిసెంబర్ 12 : రోడ్డు మీద వాకింగ్ చేస్తున్న యువకుడిని వెనకాల నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన గురువారం ఉదయం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. చిలుకూరు గ్రామానికి చెందిన సదువు నర్సింహ కుమారుడు సదువు శివకుమార్ ముదిరాజ్ (23) భాస్కర ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ చేస్తున్నాడు. గురువారం ఉదయం 5.30 గంటలకు చిలుకూరు నుంచి హిమాయత్‌నగర్ వైపు వాకింగ్‌కు వెళ్లాడు. తిరిగి వస్తుండగా చిలుకూరు మహిళా ప్రాంగణం గేట్ వద్దకు రాగానే వెనకాల నుంచి గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టింది. తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మాడల్ విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ చేయూత

బొంగుళూరు మాడల్ పాఠశాలలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన డైనింగ్ టేబుల్

ఆదిబట్ల, డిసెంబర్ 12 : విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించిన మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ చేయూతనిచ్చారు. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగుళూరు మాడల్ పాఠశాలలో దాదాపు 400 మంది విద్యార్థినీవిద్యార్థులు చదువుకుంటున్నారు. భోజనం చేసే సమయంలో నేలపై కూర్చుంటున్నారు. ఇటీవల కలెక్టర్ ఈ పాఠశాలను సందర్శించిన సమయంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి కనీస వసతుల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్పందించిన కమిషనర్ సొంతంగా రూ.2లక్షలు వెచ్చించి విద్యార్థుల కోసం డైనింగ్ టేబుల్, పాఠశాలలోని కిచెన్‌కు కరెంటు వైరింగ్, పెయింటింగ్, కిటికీలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరో రోజుకు చేరిన సమగ్ర శిక్షా ఉద్యోగుల దీక్ష



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

ఆదిబట్ల, డిసెంబర్ 12 : తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన నిరవధిక దీక్ష రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గురవారం నాటికి ఆరో రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం నాయకులు గాంధీ టోపీలు ధరించి, ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. గతంలో వరంగల్ జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల ధర్నా వేదిక వద్ద పీసీసీ హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. క్రమబద్ధీకరణ కోసం చేపట్టిన సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపిన పీఆర్‌టీయూ నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షుడు రాఘవేందర్, మాజీ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు వర్కాల పరమేశ్, కేజీబీవీ సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ మహిళా ప్రధాన కార్యదర్శి శ్రీలత, జిల్లా అధ్యక్షుడు అజీజ్, ప్రధాన కార్యదర్శి సంపత్, సభ్యులు లక్ష్మణ్, లక్ష్మి, శైలజ, నాగలక్ష్మి, నవాబ్, సత్యనారాయణ, రాధాకృష్ణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి రిమాండ్

కడ్తాల్ డిసెంబర్ 12 : ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శివప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని పల్లె చెల్కతండాకు చెందిన ఇస్లావత్ మత్రు ఈ నెల 5న రాత్రి సమయంలో అదే గ్రామానికి చెందిన మహిళ ఇంటికెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడు. ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్టు చేశామని తెలిపారు. విచారణ అనంతరం గురువారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

గ్రామ పంచాయతీ కార్మికుడికి ఆర్థిక సాయం

నందిగామ, డిసెంబర్ 12 : నందిగామ గ్రామ పంచాయతీలో కార్మికుడిగా పని చేస్తున్న శంషొద్దీన్ కొన్నేండ్లుగా అనారోగ్యానికి గురై మంచానికి పరిమితమయ్యారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో సుమతి, ఎంపీవో తేజ్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి కార్మికుడి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న సీఐటీయూ మండల కార్యదర్శి బాల్‌రాజ్

కందుకూరు, డిసెంబర్ 12 : అంగన్‌వాడీలు, ఆయాల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్, మహేశ్వరం మండల కన్వీనర్ శేఖర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చలో ఇందిరాపార్కు కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రం నుంచి బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. టీచర్లకు రూ.18వేలతో పాటు పర్మినెంట్, ఎల్ఐసీఎప్, సౌకర్యం, పదవీ విరమణ, బెనిఫిట్స్ తదితర హామీలను అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగ్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవు

మాడ్గుల, డిసెంబర్ 12 : అనుమతి లేకుండా కిరాణం దుకాణంలో మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని సీఐ జగదీశ్ తెలిపారు. మండల పరిధిలోని ఆర్కపల్లి, నాగిళ్ల గ్రామాల్లోని కిరాణా దుఖాణాల్లో గురువారం తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా ఉన్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని తెలిపారు. ఆర్కపల్లిలో దాడి చేసి ఓ నిందితుడిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచామని తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

ఆదిబట్ల, డిసెంబర్ 12 : అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంపీ పటేల్‌గూడ గ్రామంలో గురువారం జరిగింది. ఆదిబట్ల ఎస్సై బాల్‌రాజ్ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన గజ్జెల తేజేశ్వర్‌రెడ్డి (24) వ్యాపారం చేసే వాడు. బుధవారం ఉదయం స్నేహితుడి పుట్టిన రోజు వేడుక కోసం మన్నెగూడకు వెళ్లాడు. సాయంత్రం వరకు తిరిగి ఇంటికి రాక పోవడంతో అనుమానంతో తల్లి తమ వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చూసింది. పశువుల షెడ్డులో ఇనుపరాడుకు తాడు కట్టి ఉరివేసుకున్నాడు. గమనించిన తల్లి కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు వచ్చి ఉరి వేసుకున్న తేజేశ్వర్‌ను కిందకు దించారు. అప్పటికే మృతి చెందాడు. మృతుడి తల్లి ఆదిబట్ల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఎస్సై తెలిపారు.

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపాలి

క్రీడలను ప్రారంభించి మాట్లాడుతున్న ఎంపీడీవో గీత

కందుకూరు, డిసెంబర్ 12 : విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపాలని ఇన్‌చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి గీత తెలిపారు. మండల పరిధిలోని నేదునూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సంద్భరంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో నూ రాణించాలని కోరారు. ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రభుత్వం ప్రొత్సహిస్తున్నదని పేర్కొన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణిస్తే మంచి గుర్తింపు ఉంటుందని వివరించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుంచి 18 వాలీబాల్ టీంలు, 12 కబడ్డీ టీంలు, 8 ఖోఖో టీంలు పాల్గొన్నాయి. కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు గంగుల శమంతాప్రభాకర్‌రెడ్డి, నేదునూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ శర్మ, పీఈటీలు అబ్దుల్లా, మల్లేశ్వరి, స్వామి, భాస్కర్, జావిద్, శేఖర్, ఉపాధ్యాయులు విజయ, మోహనకృష్ణా, బషీర్, కరుణాకర్, కౌసల్య, గ్లోరి, శాంతాకుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెళకువలు పాటిస్తే అధిక దిగుబడులు

వ్యవసాయం.. యాంత్రీకరణ సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ, డిసెంబర్ 12: ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు చేసిన పంటల్లో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని ప్రణాళిక బోర్డు రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. గురువారం రాజేంద్రనగర్‌లోని జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ప్లాంట్ పాథాలజీ, ఇన్నోవేషన్ అప్రోచ్ ఇన్‌ప్లాంట్ డిసీజ్ మేనేజ్‌మెంట్ (ఆర్ఎపిపీఐడీ) అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయంతో ఇండియన్ పాథాలజీకల్ సొసైటీ, (సెంట్రల్ జోన్) దక్కన్ సొసైటీ ఆఫ్ ప్లాంట్ ఫాథాలజీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్ తదితర నూతన సాంకేతికతలను సస్యరక్షణలో వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో తాడేపల్లి గూడెం హార్టికల్చర్ యూనివర్సిటీ వీసీ గోపాల్, హార్టికల్చర్ వీసీ రాజిరెడ్డి, ఎన్‌జీ విశ్వవిద్యాలయం వీసీ శారదాజయలక్ష్మి తదితరులు పాల్గొని శాస్త్రవేత్తలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రా